# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16+4

శనివారం 14 ఏప్రిల్ 2018


పెట్రోలియం కోర్సులకు..

# పుష్కలంగా ఉద్యోగావకాశాలు

» పెట్రోలియం కోర్సుల ప్రోగ్రాం డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీ రావు




జేఎన్‌టీయూకేలోని పెట్రోలియం, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ భవనం

**జేఎన్టీయూకే:** పెట్రోలియం కోర్సులు చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయని జేఎన్టీయూకే పెట్రోలియం కోర్సుల ప్రోగ్రాం డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీ రావు తెలిపారు. బీటెక్‌లో పెట్రోలియం ఇంజనీరింగ్, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ కోర్సులుంటాయి. నాలుగేళ్ల వ్యవధిగల ఈ కోర్సులో చేరేందుకు ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపుతో పాసై ఎంసెట్‌లో సాధించిన ర్యాంకు ద్వారా ప్రవేశం పొందవచ్చు. బీటెక్‌లో పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ కోర్సు, కెమికల్ ఇంజనీరింగ్ కోర్సుతో కూడా సమానం. పెట్రోలియం ఇంజనీరింగ్‌లో 50సీట్లు, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్‌లో 50సీట్లు ఉంటాయి.

● ఎంటెక్‌లో పైప్‌లైన్ ఇంజనీరింగ్ కోర్సు ఉంది. దీనిలో 20సీట్లు ఉండగా వా టిని గేట్, ఏపీపీజీఈసెట్ ద్వారా విద్యార్థులకు వచ్చిన ర్యాంకును బట్టి భర్తీచేస్తా రు. భర్తీకాని సీట్లుంటే వాటిని పరిశ్రమల స్పాన్సర్‌షిప్ ద్వారా భర్తీచేస్తారు. బీటెక్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఇంజనీరింగ్, కెమికల్, మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఉత్తీర్ణులైనవారు అర్హులు.

● పెట్రోలియం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆయిల్, గ్యాస్ కంపెనీల్లో నాలుగు విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. రిజర్వాయర్ ఇంజనీరింగ్, డ్రిల్లింగ్ ఇంజనీరింగ్, డ్రిల్లింగ్ ఫ్లూయిడ్స్ ఇంజనీరింగ్, ప్రొడక్షన్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఓఎన్‌జీసీ, ఆర్ఐఎల్, ఆయిల్ ఇండియా, హేకర్స్ సొల్యూషన్స్ వంటి కంపెనీల్లో అవకాశాలుంటాయి. స్లమ్‌బర్గర్, హల్లీబర్టన్, వెదర్‌ఫోర్డ్, బీజే సర్వీసెస్, బేకర్‌హగ్స్ వంటి ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు రూ.60వేల ప్రారంభ వేతనం ఉంటుంది. రిఫరెన్స్‌ద్వారా కూడా ఉద్యోగాలకు వెళ్లవచ్చు. బీటెక్‌లో 75 నుంచి 80శాతం మార్కులు సాధించి కమ్యూనికేషన్, ఫండమెంటల్ ఇంజనీరింగ్ అంశాలపై పట్టు సాధించాలి.

● పీసీఈ పూర్తిచేసిన విద్యార్థులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, పెట్రోలియం రిఫైనరీల్లోను, ఎస్ఆర్ ఆయిల్, ఆర్ఐఎల్ రిఫైనరీల్లో ఉద్యోగాలు లభిస్తాయి. సాఫ్ట్‌వేర్ రంగంలో ఎనర్జీ విభాగంలో ఈ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులను ఎగ్జిక్యూటివ్‌లుగా తీసుకుంటున్నారు. టెక్‌మహీంద్ర, యాక్సెంచర్, టీసీఎస్, ఇన్ఫోసిస్‌ల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ఈ విభాగాల్లో ప్రతిభ కనబరచి అధిక మార్కులు సాధించిన విద్యార్థులు అధిక జీతాలు ఆర్జించవచ్చు.

### ● కష్టపడి చదివి సరైన దృక్పథాన్ని కలిగి ఉండాలి



ఈ కోర్సులు చేసే విద్యార్థులు కష్టపడి చదివి సరైన దృక్పథాన్ని కలిగి ఉండడం ద్వారా మంచి ఉద్యోగాలను సాధించవచ్చు. కమ్యూనికేషన్, కంప్యూటర్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. విద్యార్థి ఆలోచనా సరళి బాగుండాలి. నూతన సాంకేతికతను పెంపొందించడానికి ప్రయత్నించాలి.

**-ప్రొఫెసర్ కేవీ రావు, పెట్రోలియం కోర్సుల ప్రోగ్రాం డైరెక్టర్**

## జేఎన్టీయూకేలోని పలు విభాగాలను పరిశీలించిన ఇన్‌చార్జ్ వీసీ

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 13:** కాకినాడ జేఎన్టీయూ, యూసీఈకేల్లోని పలు విభాగాలను ఇన్‌చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు శుక్రవారం పరిశీలించారు. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, సీఎస్ఈ, ఈసీఈ, ఫుడ్ టెక్నాలజీ, పెట్రోలియం, ఫార్మసీ కోర్సుల విభాగాలకు సంబంధించిన వివరాలను రెక్టార్ ప్రొఫెసర్ పూర్ణానందం, ఓఎస్‌డీ ప్రొఫెసర్ కేవీ రమణ, ప్రోగ్రాం డైరెక్టరు రామకృష్ణ బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రమేష్ వివరించారు. అన్నివిభాగాల్లోనూ మౌలికవసతులు, సౌకర్యాలు బాగానే ఉన్నాయని వీసీ అన్నారు.



ఫుడ్‌టెస్టింగ్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ రామకృష్ణారావు